ప్రతి అక్షరం - ప్రజల కోసం
ప్రజాజ్యోతి
తెలుగు దినపత్రిక
జర్నలిస్టులు కావలెను
మీకు "రాసే దమ్ముందా...? అయితే రండి...
ఎవరికి కోమ్ముకాయకుండా నిజాన్ని నిర్భయంగా వార్తలు రాసే దమ్ముందా..? అయితే రండీ కలిసి పనిచేద్దాం.16 ఏళ్లుగా నిరంతరంగా ప్రజల గొంతుకై నడుస్తున్న "ప్రజాజ్యోతి" దిన ప్రతిక కుటుంబంలో పనిచేద్దాం ఎలాంటి టార్గెట్లు, ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా జర్నలిస్టుగా వెలుగొందుదాం.
- డిజిటల్ మిడియాలో ఎప్పటికప్పడు వార్తలను ప్రజల ముందు ఉంచుతుదాం.
- నిజామాబాద్ ఉమ్మడి జిల్లా ప్రత్యేకం 12 పేజీలతో మీ ముందుకు వస్తుంది.
నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాలోని అన్ని డివిజన్ స్థాయి, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాన్సువాడ, జుక్కల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ (ఆర్.సి) స్థాయి రిపోర్టర్లు కావలెను.
నిజామాబాద్ సిటి, నిజామాబాద్ కలెక్టరేట్, నిజామాబాద్ క్రైం, నిజామాబాద్ రూరల్, మోపాల్, ఇందల్వాయి, జక్రాన్‌పల్లి, వేల్పూర్, కమ్మర్‌పల్లి, ఏర్గట్ల, ముప్కాల్, మెండోరా, ఆర్మూర్ టౌన్, ఆర్మూర్ రూరల్, నవీపేట్, బోధన్ టౌన్, బోధన్ రూరల్, సాలూరా, వర్ని, పోతంగల్, మోస్రా, చందూర్ మండలాల్లో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను. వారి వారి అర్హతుల,అవగాహనను బట్టి గౌరవ వేతనం ఇవ్వబడును.
www.prajajyothinews.com www.epaperprajajyothinews.com
సంప్రదించవలసిన నెంబర్లు : ఎడ్ల సంజీవ్ బ్యూరో ఇంచార్జ్
నిజామాబాద్ ఉమ్మడి జిల్లా. సెల్: 9059330305



తెలుగు దిన పత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
నిజామాబాద్
మంగళవారం 16 ఏప్రిల్ 2024
పేజీలు 8

# బిజెపిలో అంతర్గత కుమ్ములాట



## అసంతృప్తి నేతల మౌనం

## సీనియర్ల అలక... జూనియర్ల హవా...

## బిజెపిలో తప్పని వర్గపోరు

## ఎంపి తీరుపైనే అలక








(నిజామాబాద్ ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రజాజ్యోతి, ఎడ్ల సంజీవ్)

నిజామాబాద్ బిజెపిలో అసంతృప్తి సెగలు రాజుకుంటున్నాయి. ఒకవైపుప పార్లమెంట్ ఎన్నికలు నోటిఫికేషన్ దగ్గర పడుతుండటంతో ఈ సెగలు మరింత ముదురుతున్నాయి. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా తయారు అవుతుంది. పదవులు రాలేదని కొందరు, ప్రాధాన్యత లేదని మరికొందరు. సీనియర్లకు గౌరవం లేదని, జూనియర్లకు పదవులు అంటగడుతు న్నారనే విమ ర్శలతో అంటకా గుతున్నారు. తిలపాపం తలపడికేడు అన్నట్లు ఎవరు చేసిన పాపం ఎవరి అంటనుందో కాని బిజెపిలో మాత్రం అంతర్యుద్ధం కొనసాగుతుంది. బయటకు ఎవరు నోరు విప్పకపోయినప్పటికి లోలోన మాత్రం తమ అసంతృప్తిని అయా సమావేశాల్లో పార్టీ పెద్దల మధ్య గోడు వెళ్లబోసుకుం టున్నారు. ఇది ఇప్పుడు ముదిరి పాకాన పడుతుంది. దీనికి తోడు నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ వ్యవహారశైలితో పాటు కార్యకర్తలకు, ప్రజలకు అందనంతా దూరంలో ఉండటం కూడా ఇప్పుడు అంతర్గత పోరుకు కారణం అవుతుంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో పార్టీలోని అన్ని వర్గాల నేతలను మిగతా2లో..

## ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్ష

# అధికారులకు దిశా నిర్దేశం



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:
నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సాయంత్రం నిజామాబాద్ లోక్ సభ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బోధన్, ఆర్మూర్, బాల్కొండ, జగిత్యాల, కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ ఆఫీసర్లు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెల 18 న విడుదల కానుండగా, ఆ రోజు నుండే నామినేషన్ల మిగతా2లో..

# మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల నిరోధానికి కలిసికట్టుగా కృషి

## అదనపు కలెక్టర్ అంకిత్



నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:
సమాజానికి పెను సవాలుగా మారిన మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు నిరోధానికి సంబంధిత శాఖల అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ అంకిత్ సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన సోమవారం జిల్లా స్థాయి మాదకద్రవ్యాల నిరోధక కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, రవాణా తదితర అంశాలపై సమావేశంలో చర్చించి, వాటి నియంత్రణకు చేపట్టాల్సిన చర్యల గురించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు అధికారులు మిగతా2లో..

# అంబేడ్కర్ అంటే "మంచి మార్పు" కు ప్రతీక

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:
డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ తెలుగు సంఘం (ఏటీఎస్) ఆధ్వర్యంలో ముంబై ఆంటాప్ హిల్ లోని సంఘం భవనంలో 133వ భీం జయంతి వేడుకలు జరిగాయి. ఆరంభంలో మహిళ కార్యకర్తలు బుద్దుడు, భీంరావు చిత్రపటాలపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాయకులు భీంరత్న మాలజీ, జి.



మిగతా2లో..

## వడ్డీ వ్యాపారులపై పోలీసుల దాడులు

### పోలీస్ కమిషనర్ వెల్లడి

### 40 చోట్ల పోలీసుల దాడులు

### 30 కేసులు నమోదు

నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 15:
నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగేనవార్, ఐపీఎస్., గారి ఆదేశాల మేరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో నేడు ఉదయం నుండి ఇప్పటి వరకు మొత్తం 40 చోట్ల దాడులు నిర్వహించగా 30 కేసులు నమోదు చేయడం జరిగింది.వీరి వద్ద నుండి కోట్ల రూపాయలు విలువైనటువంటి ప్రామిసరీ నోట్లు, పట్టా పాస్ బుక్కులు, ఏటీఎం కార్డులు, నగదు స్వాధీనం చేసుకోవడం జరిగింది. వీరు అందరూ దాదాపు రెండు రూపాయల నుండి 20 రూపాయల వరకు వడ్డీ తీసుకుంటున్నట్లు సమాచారం.ఈ వడ్డీ వ్యాపారస్తులు చాలామంది వడ్డీకి తీసుకున్న వారిపై మిగతా2లో..

